క్లుప్తంగా

నేడు కారంచేడులో 'మా నమ్మకం నువ్వే జగన్'

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు-2 గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు గ్రామంలో నిర్వహించే కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు హాజరవుతారని అధికారులు, సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని కోరారు.

అమ్మనబ్రోలు రైల్వేస్టేషన్ నుంచి అద్దంకికి బస్సు

అద్దంకి రూరల్: అమ్మనబ్రోలు రైల్వేస్టేషన్ నుంచి నాగులుప్పలపాడు, బీ నిడమానూరు మీదుగా అద్దంకి వరకు ఉదయం 7.45 గంటలకు బస్సు ఏర్పాటు చేసినట్లు డీఎం రామ్మోహనరావ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి వచ్చే ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

అద్దంకి రూరల్: అద్దంకి ఆర్టీసీ డిపోలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం రామ్మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి పరిసర గ్రామాల ప్రయాణికులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. 99592 25697 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

ప్రాచీన ఆయుర్వేద వైద్యంతో ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఆయుర్వేద వైద్యులు

జే.పంగులూరు: ప్రాచీన ఆయుర్వేద వైద్యాన్ని అందరూ ప్రోత్సహించాలని పంగులూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు కృష్ణకుమార్ అన్నారు. జాతీయ ఎనిమిదో ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం పంగులూరులో ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ మన పరిసరాల్లో పెరుగుతున్న అనేక మొక్కల గురించి మనకు తెలియదని, ఆ మొక్కల ఉపయోగాలు తెలుసుకుంటే, వాటి ద్వారా మనం ఎంతో ఆరోగ్యాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు బాలరాజేశ్వరి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రాంభించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు అభినందనలు



కమిషనర్‌ను సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

చీరాల: మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి స్పెషల్ గ్రేడ్-1 కమిషనర్‌గా ఉద్యోగోన్నతి లభించడంతో గురువారం పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌ను మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, చీమకుర్తి బాలకృష్ణ, గోలి జగదీష్, గోలి స్వాతి, కె.యానాదిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ సుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి, కోడూరి శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ డీఈ పి.ఐసయ్య, ఉమాశంకర్, వరదయ్య, మున్సిపల్ సిబ్బంది ఆయనకు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్ పద్మావతి

కారంచేడు: ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని కుంకలమర్రు కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి అన్నారు. గురువారం ఆమె మండలంలోని కుంమలమర్రు గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. అన్ని రకాల రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కుకింగ్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అద్దంకిలో జగనన్నకు చెబుదాం

అద్దంకి రూరల్: పట్టణంలోని కామేపల్లి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దేవసేన కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాచిన కృష్ణచైతన్య పాల్గొంటారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

సంక్షేమం, అభివృద్ధిపైనే జగనన్న దృష్టి



అద్దంకిలో అభివృద్ధి సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మార్టూరు సచివాలయం-1 పరిధిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

- పండుగలా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- ప్రజల నుంచి భారీ స్పందన

జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి రూరల్/అద్దంకి/మేదరమెట్ల: జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ తెలుసుకునేందుకే డిస్‌ప్లే బోర్డులను సచివాలయాల వారీగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం అద్దంకిలోని రాజీవ్ నగర్‌లోని రామ్‌నగర్-1 సచివాలయం వద్ద సంక్షేమ అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ అర్హతకలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు దేసు పద్మేష్, అనంతలక్ష్మీ, కమిషనర్ శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

☛ అద్దంకి మండలంలోని శింగరకొండ పాలెం సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రజలను అన్నివిధాలుగా ఆదుకున్న జగనన్న ప్రజల హృదాయాల్లో నిలిచిపోయారన్నారు. జగనన్న పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, ఎంపీపీ అవిశెన జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ ఏ తిరుపతయ్య, గ్రామ సర్పంచ్‌లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

☛ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికి జగన్ మోహన్‌రెడ్డి అవసరం ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని పంగులూరు-1 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో జే.పంగులూరు ఎంపీడీవో రామాంజినేయులు మాట్లాడుతూ పంగులూరు సచివాలయం-1లో 1350 మంది కుటుంబాలకు 33 మూడు పథకాల కింద రూ. 26.28 కోట్లు లబ్ధిదారులకు అందాయన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు 'మా నమ్మకం నువ్వే జగన్' జెండాను బస్టాండ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, ఎంపీటీసీ సభ్యుడు నూతలపాటి రాములు వీరరాఘవులు, కో ఆప్షన్ సభ్యులు ఖాశీఖాన్, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ రఘురామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

☛ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనుల గురించి తెలుసుకోవాలని సచివాలయాల వారీగా జాబితా బోర్డులు ఏర్పాటు చేసినట్లు బాపట్ల రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బల్లికురవ సచివాలయంలో నోటీసు బోర్డులో లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా చింతల పేరయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డి రెండోసారి సీఎంను చేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జేఈఎస్ అధ్యక్షుడు టి. నరేష్, ఎంపీడీవో రాంబాబు ఈవోఆర్డీ సుమతి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

☛ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. మండల కేంద్రం కొరిశపాడు సచివాలయం-1 (కుర్రవానిపాలెం) పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో సురేష్‌బాబు మాట్లాడుతూ కుర్రవానిపాలెం పంచాయతీకి సంబంధించి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు గాను మొత్తం రూ.11.95 కోట్లు కేటాయించాన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.దశరథరామయ్య, మండల కన్వీనర్ రావి శ్రీధర్, మండల, నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు..

కారంచేడు/యద్దనపూడి/మార్టూరు/చినగంజాం: గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం కులమత పార్టీలకతీతంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన విషయం తెలియజెప్పడం కోసమే ప్రజల్లోకి ధైర్యంగా ముందుకు వెళదాం అని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. వై ఏపీ నీడ్స్ జగన్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మార్టూరు సచివాలయం-1 పరిధిలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారం చేపట్టిన ఆరంభంలోనే కరోనా మహమ్మారితో ప్రపంచం వణికిపోయిందన్నారు. అటువంటి సమయంలో సీఎం జగన్ తన ప్రజలకు అండగా నిలిచిన వైనం దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్ వైపు చూసి ఔరా అని ముక్కున వేలేసుకున్న విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదని ఆయన అన్నారు. అదే సమయంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన సుపుత్రుడు లోకేష్‌లు ప్రజలకు దూరంగా పక్క రాష్ట్రంలో హైదరాబాద్‌లో తలదాచుకున్న విషయమై ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కరపత్రాలను ఆమంచి అధికారులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఇటీవల వరకు సచివాలయ-1 పరిధిలో లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించిన పథకాల తాలుకు రూ.24.73 కోట్ల వివరాలను సచివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం శివాలయం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఎస్సీ కాలనీలో పార్టీ నాయకుడు గొట్టిపాటి ఆనంద్ నివాసంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు సమావేశమై పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాబాయి, ఎంపీపీ భూక్యా శాంతిబాయి, ఎంపీడీఓ జీ నితిన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, మీరావలి, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, పార్టీ నాయకులు బాబునాయక్, రాజా నాయక్, మైలా నాగేశ్వరరావు, గడ్డం మస్తాన్ వలి, సుగుణరావు, జీ రవిచంద్, కొండా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

☛ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కారంచేడు ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. సాయంత్రం ఆయన మండల కేంద్రమైన కారంచేడు-1 గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, ఈఓ అంజయ్య, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ పర్చూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. పర్చూరు సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు, లంక శివ, ముప్పాళ్ల రాఘవయ్య, కోట శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్, రావూరి ప్రసాద్, గాదె సురేష్, ముప్పలనేని శ్రీనివాసరావు, కుక్కపల్లి నాగేశ్వరరావు, తులసి నాగమణి, శివకుమారి, జంగా అనిల్, వెస్లీ, కే రమేష్, పీ రవీంద్ర, కంకట శ్రీనివాసరావు, కే రాజా తదితరులు పాల్గొన్నారు.

☛ ఇంకొల్లులో సచివాలయం-1 పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, జేసీఎస్ కన్వీనర్ మస్తాన్ వలి కార్యక్రమాన్ని గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారు అనూష, సర్పంచ్ యేజర్ల ప్రసన్న, ఎంపీటీసీ రావి పేరయ్య, జిల్లా కార్యదర్శి షేక్ బాబుల్లా, షేక్ ఇమ్రాన్, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

☛ చినగంజాం ఎంపీడీవో కే స్వరూపరాణి అధ్యక్షతన సంక్షేమ పథకాలను సమావేశంలో లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఈఓపీఆర్డీ ఎస్ వేణుగోపాలకృష్ణమూర్తి, కార్యదర్శి ఏ మస్తాన్‌వలి పాల్గొన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి పర్యటన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమోపు పద్మప్రియ, సుబ్బారెడ్డి, పాదర్తి ప్రకాష్, కేవీ సుబ్బారావు చౌదరి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

☛ యద్దనపూడి సచివాలయ పరిధిలో గురువారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అందిన నగదు వివరాలతో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ వీ రేణుక, వైఎస్సార్ సీపీ నాయకులు, మండల ప్రత్యేకాధికారి మోహనరావు, నోడల్ అధికారి, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు, గృహ సారథులు హాజరయ్యారు.

మళ్లీ సీఎం జగనన్నే కావాలి..



చీరాలలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చీరాల/వేటపాలెం: రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిందని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని క్లస్టర్-1 మరియమ్మపేట సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల మేలు చేసే పలు సంక్షేమ పథకాలను అందించిందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనేది సీఎం జగన్ లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే దళారులు లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పట్టణపార్టీ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జులు దాసరి రామకృష్ణ, కోలా శివ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల అనిల్, గోలి స్వాతి, కె.యానాదిరావు, కో-ఆప్షన్ మెంబర్ షేక్ కబీర్, పార్టీ నాయకులు ఎస్.అనిల్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, యాతం మేరిబాబు, షేక్ సుభాని, షేక్ రియాజ్, వాసిమళ్ల వాసు, చిలుకోటి శ్రీను, తలకాయల సుధీర్, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, రావినూతల నాగేశ్వరరావు, మెప్మా సీఎంఎం సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

☛ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూర్చే విదంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని వేటపాలెం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారుల జాబితా ప్రదర్శించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, పులి వెంకటేశ్వర్లు, జమ్మి ప్రసాద రెడ్డి, అందెకృష్ణ, మదుర రవి, ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి, దంతం హనుమంతరావు, సాదు రాఘవ, ఖజ్జీ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ ఆనందాలు

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మండలంలోని శంఖవరప్పాడు (రెడ్డిపాలెం) గ్రామంలో నిర్వహించారు. దీనిలో భాగంగా కృష్ణచైతన్య ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేశారన్నారు. వలంటీర్ల ద్వారా ఒకటో తేది ఉదయం 5 గంటల కల్లా అవ్వా తాతలకు ఫించన్లు అందజేస్తున్న ఘనత జగన్నకే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటపై వచ్చే జనవరి నంచి రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి పక్షాలైన టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు పన్నిన ప్రజా సంక్షేమం కోసం నిరతరం శ్రమించే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని చైతన్య అన్నారు. కార్యక్రమంలో పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, ఎంపీపీ అవిశెన జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జగనన్న గోరుముద్ద ఓ వరం



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఈవో

బల్లికురవ: నాణ్యతతో మంచి పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరమని ఎంఈవో 1, 2 వస్త్రాం నాయక్, రమేష్‌బాబు కోరారు. గురువారం పాతమల్లాయపాలెం, ప్రాథమికోన్నత పాఠశాలను వార్షిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాల రికార్డులు, విద్యార్థుల అటెండెన్స్ ఈ ఏడాది విద్యా సంవత్సరంలో పరీక్షలో వచ్చిన మార్కులు, తరగతుల నిర్వహణ పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్ ప్రభాకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యద్దనపూడి: యద్దనపూడి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సీహెచ్ గోపి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అన్ని పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



యద్దనపూడిలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈవో

మార్టూరులో నేడు ప్రజావేదిక

మార్టూరు: మార్టూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జీ నితిన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 15 రోజులుగా మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన ఆడిట్‌కు సంబంధించి మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

మిర్చి పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి

మార్టూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మిర్చిని తెగుళ్లు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖాధికారి బి. హనుమంత్ నాయక్ అన్నారు. మండలంలోని ద్రోణాదుల గ్రామంలో గురువారం మిర్చి పంటలను పరిశీలించిన ఆయన స్థానిక రైతులు రైతు భరోసా కేంద్ర సిబ్బందితో మాట్లాడారు. మిర్చి పంటపై నల్లి, తామర పురుగు, తెల్లదోమ వంటి పురుగులు ఆశించే అవకాశం ఉందన్నారు. రైతులు సామూహికంగా ఎకరాకు 25 నుంచి 30 నీలం రంగు జిగురు అట్టలు అమర్చడం ద్వారా తామర పురుగు జీవితచక్రాన్ని నాశనం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

104 మందికి కళ్లజోళ్లు పంపిణీ



కళ్లజోళ్లను అందిస్తున్న నిర్వాహకులు

చీరాల అర్బన్: పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ చీరాల బ్రాంచి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తోటవారిపాలెంలో కళ్ల పరీక్షలు చేయించుకున్న 104 మందికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. గత నెల 29న తోటవారిపాలెంలోని ఎంపీపీ స్కూల్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి 300 మందికి డాక్టర్ జీవీ పున్నారావు, డాక్టర్ చెన్నకేశవరావు, ఆప్తాలమిస్ట్ వీవీఎస్ కళ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అలానే చిలుకోటి గంగాధర్, దామర్ల వెంకటరమణ, గంజి భాస్కరరావులు అందించిన ఆర్థిక సాయంతో 98 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ చీరాల బ్రాంచి అధ్యక్షులు డాక్టర్ జీవీ పున్నారావు, కార్యదర్శి ఊట్ల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఊట్ల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధా

వేటపాలెం: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీరాల కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా తెలిపారు. స్థానిక సర్వోదయ కాలనీలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ న్యాయం దృష్టిలో అందరూ సమానులే అన్నారు. న్యాయానికి గొప్ప, పేద అన్న తేడా లేదని పేర్కొన్నారు. పేద, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సాయాన్ని అందిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో పేదలు జీడిపప్పు పరిశ్రమల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, అటుంటి వారికి వారు పనిచేసే వృత్తిలో ఎటుంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే న్యాయ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్మికులు, బాలకార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ రమేష్ బాబు, న్యాయవాది జీవీ ఈశ్వరి, సిబ్బంది, పీఎల్‌వీ సుభానీ, అర్క్, జీడిపప్పు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీవాసరావు పాల్గొన్నారు.

గ్రామాలపై దృష్టి తప్పనిసరి



పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ

బల్లికురవ: త్వరలో జరిగే ఎన్నికల్లో గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బాపట్ల డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం బల్లికురవ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులు పెండింగ్ కేసులు పరిశీలించారు. నేరాలను నియంత్రించాలని ఎస్సై వీ.వేమనను ఆదేశించారు. ఒక్కో గ్రామ పంచాయితీ వార్డుకు ఒక్కో పోలీసు కానిస్టేబుల్‌కు బాధ్యతలు అప్పగించాలన్నారు. అక్కడి ప్రజలతో మమేకం అవుతూ ప్రశాంతం జీవించాలన్నారు. ఈ తనిఖీలో సంతమాగులూరు సీఐ ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.